మాత్రమే పరిపాలించాలని, రాజకీయ వారసత్వం కోసం కాకుండా ప్రధాని పి.వి. నరసింహారావుకు చిక్కులు, ఆటంకాలు కల్పించాలనే ఉద్దేశమే స్పష్టంగా కనిపిస్తోంది. సోనియా మాత్రం మౌనంగా వుంటున్నారు. తన పేరు మీదుగా జరుగుతున్న 'రూమర్స్'ని గమనిస్తున్నారు. అయితే తన పేరుతో పి.వి. నరసింహారావు చిక్కులను ఎదు ర్కొనకుండా చూస్తున్నారు కూడా. ఆగస్టు అయిదున కాంగ్రెస్ ఎం.పీ. లందరికి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ఆఫీసు నుండి కబురు వెళ్ళింది. పార్టీ ఎం.పి.లందరిని కలుసుకోవడానికి సోనియా సమ్మ తించారని అయితే బడ్జెట్‌పై చర్చ జరుగుతున్న సమయంలో ఇటువంటి సమావేశం, ఈ సమావేశ ప్రతిపాదన వెనక గల రాజకీయ ముఠా ఎత్తుగడను సోనియా గ్రహించి సమావేశాన్ని రద్దు చేసినట్లుగా ప్రకటించి ప్రభుత్వాన్ని కాపాడారు.

సోనియా పేరును తమ స్వార్థానికి వాడుకుం టూ, గాంధీ కుటుంబ విధేయులమని చెప్పుకుం టున్న ముఠా పి.వి. ప్రభుత్వం మీద అదుపు సంపాయించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. పి.వి. నరసింహారావు తిరుగులేని నాయకుడు కాక పోవడంతో, సోనియా పేరుతో ముఠాలు కడుతున్న వారిని ఎదుర్కొ లేకపోతున్నారు. ఆగస్టు 4న రాజ్యసభలో ప్రభుత్వ బిల్లును వ్యతిరేకిస్తూ అహ్లూవాలియా తీర్మానం ప్రవేశపెట్టి ప్రభుత్వ పరువును పోగొట్టారు. రాజీవ్‌గాంధీ నాయకత్వం లో ఇటువంటి క్రమశిక్షణా రాహిత్యం ఉండేది కాదు. సోనియా రాజకీయాలలో ప్రవేశించాలని నిత్యం గొంతెచించే అహ్లూవాలియా మీద పి.వి. క్రమశిక్షణ చర్య తీసుకోలేదు. ఒక విధంగా ఆలోచిస్తే సోనియా పేరుతో పార్టీలో కొందరు ప్రభుద్దులు పార్టీ మంచి వేటు పడకుండా తప్పించుకోగలుగుతున్నారు.

సోనియాగాంధీ మాత్రం ఇంతవరకు తన భవిష్యత్తు కార్యక్రమమేమిటని ప్రకటించనప్పటికి రాజీవ్ ఫౌండేషన్ మీద దృష్టి కేంద్రీకరించాలని ఆమె ఆశిస్తున్నట్లుగా ఉంది. రాజీవ్ ఫౌండేషన్ ట్రస్టీకి ప్రభుత్వం వందకోట్లు కేటాయించడంతో పెద్ద దుమారా చెలరేగింది. రాజీవ్ పేరు మీదుగా చేస్తున్న ఒక మంచి ప్రయత్నం ఇలా వివాదాలలో ఇరుక్కుపోవడంతో సోనియా కలత చెంది ప్రభుత్వం ఇవ్వజూపిన గ్రాంటుని నిరాకరించి ప్రభుత్వాన్ని మరోసారి వీక్షించారు. రాజీవ్ ఫౌండేషన్‌కి వందకోట్లు కేటాయించడం వెనుక ఆర్.కె.ధావన్, సతీష్ శర్మల పాత్ర ఉంది. అయితే ఇది వివాదంగా మారడంతో వారు ప్రభుత్వాన్ని సమర్థించక ప్లేటు ఫిరాయించారు. సోనియా మాత్రం ప్రభుత్వానికి తన పరంగా ఎటువంటి సమస్యలు ఎదురు కావడానికి ఇష్టపడటం లేదు.



తగ్గపాత్ర కావాలి!

[illegible]



సోనియా భవితవ్యం

సోనియా రాజకీయాలలో ప్రవేశించా లంటే చిటికెలో పని, కాని స్వార్థ రాజకీయాలకి తన అత్త, భర్త బలయిపోయిన సంఘటనలు కళ్ళముందే కదులుతున్నాయి. రాజకీయాలలో చేరాలని ఒక వర్గం చేస్తున్న ప్రయత్నాలు వారి స్వార్థం కోసమేనని ఆమెకి తెలుసు. అమేథీతో ఆమెకి విడదీయరాని బంధం వుంది. ఆ బంధాన్ని అలాగే ఉంచేందుకు ఆమె రాజకీయాల్లోకి రావలసిన అవసరం లేదు. ఒక సంఘసేవకురాలిగా కూడా పని చేయవచ్చు. సోనియా గాంధీ ఇప్పటి వరకు వివాదాస్పదమయిన వ్యక్తిగా వార్తల్లోకి ఎక్కలేదు. రాజకీయాలలో చేరి ఆమె వివాదాస్పదం కాబోదు.

— కె. ఆర్. నారాయణరాజు

# బుల్లికథ

రామం సత్యంపాడు బస్టాప్‌లో నిల్చుని అరగంట పైనే అయింది. రావల్సిన బస్సు ఇంకా రాలేదు. రామం మనసు ఆవందంతో ఉరకలు వేస్తుంది. దానికి కారణం లేకపోలేదు.





రామం అమ్మాయిల వేటలో సిద్ధహస్తుడు. రోజూ బస్టాప్‌లో నిల్చుని ఉమెన్స్ కాలేజీ అమ్మాయిలకు సైట్ కొట్టడం అతని దిన చర్యలో ఓ భాగం. అయితే ఏ అమ్మాయి కూడా అతని వలలో పడలేదు. నిన్నటిరోజు మాత్రం అతను ఎప్పటికీ మర్చిపోలేని రోజు.

నిన్న ఉదయం మామూలుగా బస్టాప్‌లో సైట్ కొడుతుండగా ఒక అమ్మాయి వచ్చింది. అంతే! రామం ఆ అమ్మాయి వెంట ఫాలో అయ్యాడు. ఆ అమ్మాయి కూడా చాలా బాగా మాట్లాడింది. పైగా రేపు ఆదివారం మా ఇంటికి రమ్మని ఆహ్వానిం చింది కూడా!

ఇంతలో రావల్సిన బస్సు రావటంతో బస్సులో ఆ అమ్మాయి చెప్పిన అడ్రస్ వెతుక్కుంటూ వెళ్ళాడు. అడ్రస్ దొరకడంలో పెద్ద ఇబ్బందేం కలగలేదు.

ఇల్లు చాలా బాగుంది. అమ్మాయిలాగే అను కుంటూ కాలింగ్ బెల్ నొక్కడానికి ప్రయత్నిస్తూ నేమ్‌ప్లేట్ చూసి ఉలిక్కిపడ్డాడు. దానిపై ప్రసాద్ "సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్" అని ఉంది. రామంకు వెంటనే చెమటలు పట్టేసాయి. కాళ్ళు, చేతులు వణకడం మొదలుపెట్టాయి. వెంటనే అక్కడ నుండి పలాయనం చిత్తగించాడు. గతంలో ఒకసారి ఓ అమ్మాయి వెంటపడ్డ కారణంగా మూడు రాత్రులు తిండి, తిప్పలు లేకుండా చేసిన ఆ ఇన్‌స్పెక్టర్‌ని ఎలా మర్చిపోగలడు.

గౌతమ్ నరసింహమూర్తి, ఏలూరు